# త్వరలోనే బూర్గంపహాడ్ ప్రజలకు మెరుగైన వైద్యం

- రూ. 2.70 కోట్లతో అత్యాధునిక హంగులతో ప్రజా వైద్యశాల నిర్మాణం
- పనుల పురోగతిని పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్, జనవరి 17 ( డిడి9 వార్త )** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ప్రజల చిరకాల స్వప్నమైన నూతన ప్రజా వైద్యశాల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. సుమారు రూ. 2.70 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ఈ ఆస్పత్రి నిర్మాణ పనులను స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భవన సముదాయంలోని ప్రతి గదిని కలియతిరుగుతూ, జరుగుతున్న పనుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ.. మండల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు త్వరితగతిన అందుబాటులోకి రావాలని, అందుకోసం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ..."మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆధునిక వైద్యశాల కల నేడు సాకారమవుతోంది. ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత ప్రమాణాలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నాం. వచ్చే కొద్ది రోజుల్లోనే పనులన్నీ పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. పేదలకు మెరుగైన ప్రభుత్వ వైద్యం అందించడమే మా లక్ష్యం," అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# సేవ్ మేడారం

- ప్లాస్టిక్ రహిత మేడారం అందరి లక్ష్యం కావాలి..
- ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహా మూర్తి
- ప్లాస్టిక్ ని నివారించాలని మేడారం లో ప్లేకార్డ్స్ తో ప్రదర్శన..
- మేడారం అభివృద్ధి కి పాటు పడుతున్న రేవంత్ ప్రభుత్వానికి ధన్యవాదాలు..
- ఆదివాసీల చరిత్రను శాశ్వతం ఘనత మంత్రి సీతక్కదే..




**వెంకటాపురం, డిడి9 వార్త** .దక్షిణ భారత దేశ కుంభమేళా పేరుగాంచిన మేడారం నేడు ప్లాస్టిక్ విష కౌగకలిలో చిక్కుకున్నదని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నర్సింహా మూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సేవ్ మేడారం నినాదం తో ప్లేకార్స్ తో శనివారం మేడారం వీధుల్లో తిరిగినారు. మేడారంలోని కొంగల మడుగు డంపింగ్ యార్డ్ ని పరిశీలించినారు. అనంతరం సేవ్ మేడారం నినాదాలు చేస్తూ ప్లేకార్డ్స్ తో ప్రదర్శన చేశారు. మీడియా తో మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మేడారం చరిత్రని అభివృద్ధిని విస్మరించారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆదివాసీల చరిత్రను ప్రపంచానికి తెలిసేలాగా మరో వెయ్యేళ్ళు సుస్థిరం చేసినారని అన్నారు. అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కానీ మేడారం లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయని అన్నారు. మేడారంలో పర్యావరణం దెబ్బతింటోంది అన్నారు. ప్లాస్టిక్ కారణంగా వన్య ప్రాణులు చనిపోతున్నాయన్నారు. భూ గర్భ జలాలు,వాయు కాలుష్యం పెరుగుతోంది అని అన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకరా టి ఎస్ ఆదేశాలు జిల్లా పంచాయతీ అధికారి లెక్క చేయకపోవడం శోచనియ్యం అన్నారు. కోట్లాది మంది భక్తులు వచ్చే జాతరలో పరిశుభ్రత కరువైందని తెలియజేశారు. ప్లాస్టిక్ రహిత మేడారం ప్రభుత్వ నినాదం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతొందన్నారు. ఎక్కడ చుసిన ప్లాస్టిక్ కనపడుతోందఅన్నారు. ప్లాస్టిక్ ని,గాజు సీసాలను వేరు చేయడం లేదని విమర్శించారు. ప్లాస్టిక్ ను తగలబేడుతున్నారని, అలా చేయడం కారణంగా కర్బన్ వాయువులు గాలిలో కలిసి కాన్సర్, ఊపిరితిత్తుల సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని అన్నారు. జన ఆవాసాలకు ఆశ్రమ పాఠ శాలకు సమీపంలో డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదురుకుంటున్నారని తెలిపారు. అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పర్యావరణంతో వన్యాప్రా ణులు అంతరించి పోతున్నాయని మండిపడ్డారు.గ్రీన్ ఫండ్ పేరుతో వాహనాల వద్ద డబ్బులు వసూలు చేసి అడవిలో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థలాను తొలిగించడం లేదని ఆరోపించారు. మేడారం జాతర సమయంలో హడావిడి గా నిర్ణయాలు తీసుకోని తప్పిదాలకు కారణం అవుతు న్నట్లు తెలిపారు. జాతర సమయంలో ప్లాస్టిక్ నియాత్రణ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు . జిల్లా పంచాయతీ అధికారి తన తీరు మార్చుకొని పచ్చదనం పరిశుభ్రత మీద దృష్టి పెట్టాలని అన్నారు. ఆదివాసీ నవనిర్మాణ సేనా జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్, కుంజ మహేష్, మోడెం నాగరాజు, వాసం నారాయణ, శ్యామల గోపి నాద్, పోతురాజు, అజయ్, శివయ్య పాల్గొన్నారు.

# సీ.ఎం కప్ కు రిజిస్ట్రేషన్ తప్పని

చర్ల, జనవరి 17 (డిడి 9 వార్త)చర్ల మండల పరిధిలో నిర్వహిస్తున్న సీ.ఎం కప్ గ్రామస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలు జనవరి 20 నుంచి ప్రారంభమవుతాయని కొయ్యూరు, చర్ల, సత్యనారాయణపురం, పెదమిడిసిలేరు ఈ నాలుగు క్లస్టర్లలో నిర్వహించబడతాయని ఆ క్లస్టర్ ఇన్చార్జీలు పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుల ద్వారా లేదా నేరుగా ఆన్లైన్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయా క్లస్టర్లకు సమీపంలో గల క్రీడా మైదానాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా క్లస్టర్లలో ర్యాలీలు నిర్వహించబడతాయని ఈ ర్యాలీలను సర్పంచులు, వార్డు సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో గ్రామ కార్యదర్శులు విజయవంతం చేయాలని చర్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈదయ్య తెలియజేశారు.

# ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతుండ్రు
# అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**డిడి9 వార్త జనవరి17 కారేపల్లి :** రాజకీయ ప్రాభల్యం కోసం ఆదివాసీల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆదివాసి పోరాట హక్కుల సమితి(తుడుందెబ్బ) జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు కల్తి రాంప్రసాద్, జిల్లా నాయకులు పూనెం శివరామ్ లు ఆరోపించారు. శనివారం కారేపల్లి మండలం పోలంపల్లి సర్పంచ్‌గా పోటిచేసి ఓటమి పొందిన పూనెం హిమబిందు లు పోలీసులను ఆశ్రయించారు. వారికి మద్దతుగా పోలంపల్లి నాగయ్యగుంపుకు చెందిన గిరిజనులు, తుడుందెబ్బ నాయకులు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. ఈసందర్భంగా కొమరం భీమ్ సెంటర్‌లో తుడుందెబ్బ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ పోలంపల్లిగ్రామపంచాయతీ సర్పంచ్ గెలిచిన హేమలత ఆమె భర్త తో పాటు మరి కొంత మంది ఆదివాసీ గిరిజనులను పోలీసు కేసులతో భయభ్రంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక గిరిజనులను పావుగా వాడుకుంటూ గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని దీనిని సహించేది లేదన్నారు. పోలీసులు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహిరించి న్యాయం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ పెండెకట్ల యాకయ్య దొర, తుడుందెబ్బ మండల అధ్యక్షులు తాటి రామారావు, ఆదివాసి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరి వట్టం నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఈసాల రాంబాబు, ఎట్టి సత్యనారాయణ, జబ్బ శివరాం, కొర్స సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రుపట్లలో తొలిసారి CPL క్రికెట్ టోర్నమెంట్

- వెంకటాపురం జట్టు ఘన విజయం
- – 50 వేల ప్రైజ్ మనీతో టైటిల్

**వాజేడు, జనవరి 17 (డీడీ9 వార్త):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో మొట్టమొదటిసారిగా చంద్రుపట్ల ప్రీమియర్ లీగ్ (సీపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను దాసరి సుమన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ టోర్నమెంట్ గ్రామస్థుల విశేష ఆదరణను పొందింది.(సీపీఎల్)ఫైనల్ మ్యాచ్‌లో జగన్నాధపురం, వెంకటాపురం జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన వెంకటాపురం జట్టు 15 ఓవర్లలో 204 పరుగులు చేసి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేజింగ్‌లో దిగిన జగన్నాధపురం జట్టు 114 పరుగులకే పరిమితమైంది. దీంతో వెంకటాపురం జట్టు 90 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సీపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.ఫైనల్ మ్యాచ్ విజేతలకు టైటిల్ ప్రధానం చేయడానికి తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ డెవలప్మెంట్ చైర్మన్, భద్రాచలం శాసనసభ మాజీ సభ్యులు గౌ. శ్రీ పొదెం వీరయ్య ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరయ్యారు. విజేత వెంకటాపురం జట్టుకు టైటిల్‌తో పాటు రూ.50,000 నగదు బహుమతి, ఓడిన జగన్నాధపురం జట్టుకు రూ.20,000 నగదు మరియు షీల్డ్‌ను అందజేశారు.ఈ సందర్భంగా గౌ. శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ, గెలుపు-ఓటములు ఆటల్లో సహజమని, క్రీడల్లో క్రీడా స్ఫూర్తిని కాపాడుకోవాలని యువతకు సూచించారు. చంద్రుపట్ల, వాజేడు మండల చరిత్రలోనే తొలిసారిగా రూ.50 వేల భారీ ప్రైజ్ మనీతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయం అని నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లె డెనార్జున్, చంద్రుపట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కోరం అన్నమయ్య, కురుసం దామోదర్ తదితరులు పాల్గొని విజేత జట్టును అభినందించారు.

